క్లుప్తంగా

చిన్నారులకు బైబిల్‌పై అవగాహన



గోదావరిపేట చర్చిలో చిన్నారులకు బైబిల్‌పై అవగాహన కల్పిస్తున్న సీఆర్‌డీ పీటర్

మొగల్తూరు: చిన్నారులకు బైబిల్‌పై అవగాహన కల్పించేందుకు చిల్డ్రన్ గోస్పెల్ క్లబ్‌కు చెందిన జాయ్ రోదె టీమ్ సభ్యులు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. మంగళవారం మొగల్తూరు పంచాయతీ గోదావరిపేటలోని క్రీస్తులూథరన్ దేవాలయం పారిస్ 2లో చిన్నారులకు మాటలు, ఆటలు, పాటల ద్వారా బైబిల్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సండే స్కూల్‌కు చెందిన సీఆర్‌డీ పీటర్ మాట్లాడుతూ చిన్నారులకు ఈ వయస్సులోనే బైబిల్‌పై అవగాహన కల్పిస్తే మంచి నడవడికను నేర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జి.మోహన్, ఎల్‌సీసీ ఎం.రాజశేఖర్, సండే స్కూల్ టీచర్ జి.మోనిక తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌ను వినియోగించుకోవాలి



వాలమర్రులో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరాన్ని రోగ పీడితులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ గంటా సత్యనారాయణ అన్నారు. పాలకొల్లు మండలం వాలమర్రు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో లంకలకోడేరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్ రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. దీర్ఘకాలిక రోగంతో బాధపడుతున్న రోగుల ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెడికల్ రిపోర్టులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, సూపర్‌వైజర్ ఎస్‌కే అమళేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ తారక సత్య, ఏఎన్ఎం సుజ్ఞానమణి, ఎంఎల్‌హెచ్‌పీ యువతేజ పాల్గొన్నారు.

సరిహద్దు వివాదంలో మహిళపై కేసు నమోదు

మొగల్తూరు: సరిహద్దు విషయమై జరిగిన వివాదంలో ఓ మహిళను మరో మహిళ కొట్టి గాయపర్చిన సంఘటనలో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై ఎం.వీరబాబు మంగళవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం కొత్తపాలేనికి చెందిన బొడ్డు మంగకు, అదే గ్రామానికి చెందిన ఇంజేటి మరియమ్మకు సరిహద్దు వివాదాలున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 18న వివాదం తలెత్తగా బొడ్డు మంగను ఇంజేటి మరియమ్మ కొట్టి గాయపర్చింది. నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మరియమ్మపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎమ్మార్పీఎస్ సమావేశం

యలమంచిలి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఇలపకుర్రు గ్రామంలో మిషన్ 50 డేస్..గో టు విలేజ్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యర్లగడ్డ రత్నరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రచార కమిటీ కార్యదర్శి పసుపులేటి చిన్నబాబు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 29 ఏళ్లుగా చేస్తున్న పోరాటం వలన ఆరోగ్యశ్రీ, పింఛన్లు వంటి కొన్ని సౌకర్యాలు లభించిన అసలు లక్ష్యం సిద్ధించలేదన్నారు. ఈ నేపథ్యంలో మాదిగలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం ఏర్పాటైన మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్‌పీ) విజయం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

ఇరగవరం: ఉపాధి హామీ కూలీలకు కేరళ వామపక్ష ప్రభుత్వం తరహాలో సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రం కోరారు. మంగళవారం రేలంగిలో గోదావరి అట్టల ఫ్యాక్టరీ వద్ద ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వీరభద్రం మాట్లాడుతూ కొంత మందికి మాత్రమే ప్రభుత్వం పనిముట్లు ఇచ్చి మిగిలిన వారికి ఇవ్వడం లేదన్నారు. దీనిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని అందరికి పనిముట్లు ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీలకు రద్దు చేసిన సమ్మర్ అలవెన్స్‌లు తిరిగి ఇవ్వాలన్నారు. రెండు పూటల పని రెండు పూటల ఫొటో ద్వారా మస్టర్ రద్దు చేయాలని, పాత పద్ధతిలో కొలతల ప్రకారం ఒకే పూట పని విధానం కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి హామీని మరింత విస్తరించి 200 రోజులు పని కల్పించి రోజు కూలి 600 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గంటా సౌజన్య, చేబ్రోలు సుధారాణి, యర్లగడ్డ లలిత, ధర్మేంద్ర, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

వలంటీర్లు.. సంక్షేమ సారథులు

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు
- వేంద్ర, కాళ్లలో వలంటీర్లకు పురస్కారాల ప్రదానం



వేంద్రలో వలంటీర్‌కు పురస్కారం అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



కాళ్లలో వలంటీర్లకు వందనం కార్యక్రమంలో మాట్లాడుతున్న పీవీఎల్

పాలకోడేరు: వలంటీర్లు ప్రతి కుటుంబానికి సంక్షేమ సారథులుగా సేవలందిస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. మంగళవారం వేంద్ర గ్రామంలో ఏర్పాటు చేసిన వలంటీర్లు వందనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మీరు చేస్తున్న సేవలను గుర్తింపుగా సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు తో సత్కరిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మరింత బాధ్యతగా పని చేయాలని వలంటీర్లకు ఉద్బోధించారు. ఈ సందర్భంగా వలంటీర్లు తరపున వలంటీరు చిగురుపాటి మేరీ మోజేస్ మాట్లాడుతూ సేవ చేయడానికి వలంటీర్ విధులు ఎంతో సంతృప్తినిస్తున్నాయన్నారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వలంటీర్లు వృత్తిలో విధులు నిర్వహిస్తున్న వారికి ప్రోత్సాహక పురస్కారాలు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర పేరిట సత్కరించి ప్రోత్సాహక బహుమతులు అందించడం గర్వించదగ్గ విషయమన్నారు. రానున్న కాలంలో ఇలాంటి ముఖ్యమంత్రి మా సేవలను వినియోగించుకుంటూ పది కాలాల పాటు ప్రజలకు మంచి పాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వలంటీర్లకు పతకాలు, శాలువాలు, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడలి నాగేశ్వరి, ఉప సర్పంచ్ భూపతిరాజు సుబ్బరాజు, ఎంపీటీసీలు పాలా జ్యోతి, కాటూరి శాంతకుమారి, కొత్తపల్లి స్వాతి, భూపతి రాజు సత్తిబాబు, బుడితి నాగరాజు,వేగి రమణ, ఎస్ వేణు, సిహెచ్ దొరబాబు, వెంకటేశ్వరరావు, కే రాంబాబు, డిజిటల్ వెల్ఫేర్ అసిస్టెంట్లు నరేష్ స్రవంతి వలంటీర్లు వేంద్ర అనంత, చిగురుపాటి క్రాంతి, థెరీసా, మల్లుల పద్మ, లావణ్య, చిగురుపాటి మేరీ మోజేష్, సత్యవాణి, కృష్ణవేణి, జాన్ శిరీసా, తహసీల్దార్ షేక్ హుస్సేన్, సచివాలయ కార్యదర్శి మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం

కాళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆలోచనలను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేస్తున్న వలంటీర్ల వ్యవస్థ ఎందరికో ఆదర్శప్రాయమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. కాళ్ల మండలం పెదఅమిరం గ్రామంలో వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న అవార్డుల ప్రధాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంపీడీవో స్వాతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పీవీఎల్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో వలంటీర్ల కృషి ఎంతో గొప్పదన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఎటువంటి లంచాలకు తావు లేకుండా నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా కాళ్ల మండలంలో పెదఅమిరం, కోపల్లె, బొండాడ, బొండాడపేట, జక్కరం, ఎల్ ఎన్ పురం, వేంపాడు గ్రామాలకు చెందిన 108 వలంటీర్లకు పురస్కారాలు అందించడంతో పాటు దుశ్శాలువాలు, ప్రశంస పత్రాలు, పతకాలను అందించి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పెదఅమిరం గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు జడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరావు, జిల్లా సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, ఎంపీపీ పెన్మెత్స శిరీషవిశ్వనాథరాజు, కోపల్లె, కలవపూడి సొసైటీల అధ్యక్షుడు వేగేశ్న జయరామకృష్ణంరాజు, పెన్మెత్స ప్రసాదరాజు, సర్పంచ్‌లు యిర్రింకి పద్మావతి, తానింకి నాగరాజు, గొల్ల వెంకటసత్యనారాయణ, మన్నే నాగరాజు, ఉపసర్పంచ్ జవ్వాది కిషోర్, వీరమల్లు బోసు, పార్టీ మండలాధ్యక్షుడు గణేశ్న రాంబాబు, జవ్వాది సత్యనారాయణ, కటారి విశ్వనాథరాజు, వేగేశ్న సూర్యనారాయణరాజు, ఎంపీడీఓ జి.స్వాతి, ఏఓ ప్రభాకరరావు, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం : పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఈ నెల 28వ తేది నుంచి మూడు రోజులపాటు నిర్వహించే కోస్తాంధ్ర జిల్లాల ఏఐఎస్ఎఫ్ విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణా తరగతుల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం భీమవరంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ సుందర్, టి.అప్పలస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.మణిదీప్, వై.సంతోష్, యు.మురళి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు
- వేంద్రలో ముగిసిన గడప గడపకు మన ప్రభుత్వం



వేంద్రలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరు: వేంద్ర గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళ వారంతో ముగిసింది.డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు నేతృత్వంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ కడలి నాగేశ్వరి, నాయకులు, కార్యకర్తలు తీవ్రమైన ఎండను సైతం లెక్క చేయకుండా ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకున్నారు.. ప్రభుత్వ పథకాలు అమలుపై ఆరా తీశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటనే పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల్లో ఇంటింటికి వెళుతుంటే ప్రజల్లో మంచి స్పందన కనిపిస్తుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు 98శాతం పైగా అమలు చేయడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబంలో ఏదో ఒక పథకం లబ్ధి పొందారని మేమంతా సంతోషంగా ఉన్నామని ప్రజల తెలుపుతున్నారన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన చేయూత జగనన్న గోరుముద్ద, ఫీజు రియంబర్స్‌మెంట్, వృద్ధులు, వితంతువులు వికలాంగులకు ఇంటి వద్దకే పింఛన్, పేదలకు సొంతింటి కల నెరవేర్చడం,కాపు నేస్తం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేదల గుండెల్లో గూడు కట్టుకున్నారన్నారు. డ్రైనేజీ చిన్న చిన్న సీసీ రోడ్ల సమస్యలున్నాయని చెప్పడం జరిగిందన్నారు. సచివాలయానికి విడుదలవుతున్న 20 లక్షల నిధులతో త్వరలో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పథకాలన్నీ కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణ రాజు (చంటిరాజు), పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు పెన్మత్స వెంకటరాజు, సర్పంచ్ కడలి నాగేశ్వరి, ఉప సర్పంచ్ భూపతిరాజు సుబ్బరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, పెన్మత్స శ్రీనివాసరాజు గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, వేగి రమణ, బుడితి నాగరాజు, నేలపాటి రాజబాబు, అసినిపర్తి శేఖర్, కే రాంబాబు, బండి సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీహెచ్ దొరబాబు, ఎస్ వేణు, దావాలశ్రీను, బి నాగరాజు, శివకోడు హనుమంతరావు, పెన్మ త్స సీతారామ రాజు, పంపన శ్రీను, పెన్మత్స నరసింహారాజు, ఎంపీటీసీలుపాలా జ్యోతి,కొత్తపల్లి స్వాతి, కాటూరి శాంతకుమారి, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, సర్పంచ్‌లు ఇంజేటి మరియమ్మ, కడలి సుబ్రహ్మణ్యం, విస్సాకోడేరు సొసైటీ చైర్మన్ గెద్దం జోషి నాయకులు కార్యకర్తలు, ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

దానాల్లో అన్నదానం గొప్పది



అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్) : అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని సుంకర పద్దయ్య వీధిలోని ఆంజనేయ స్వామి మహోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని సూచించారు. స్వామివారి మహోత్సవాలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కామన నాగేశ్వరరావు, తోట భోగయ్య, జట్ల రాంబాబు, చిన్ని శ్రీను, గనిరెడ్డి త్రినాథ్, ముచ్చకర్ల సుబ్బారావు, గడప శ్రీను, జెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

6న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

సాక్షి, భీమవరం : పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన 10 అడుగుల అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని జూన్ 6వ తేదీన సాయంత్రం 4 గంటలకు శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.వీరయ్య చెప్పారు. మంగళవారం స్థానిక అంబేడ్కర్ భవన్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ సి కాసిమ్, ఎస్పీ యు.రవిప్రకాష్ తదితరులు పాల్గొంటారన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. విలేకర్ల సమావేశంలో అద్దంకి జయరాజు, పి.రాజబాబు, ఇవీ శేఖర్ బాబు, ఎన్ విజయకుమార్, ఎంవీఎస్ ప్రసాద్, కేసీహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రైయినేజీపై పైపులైన్ ఏర్పాటు



కోమటిగుంట గ్రామంలో డ్రైయిన్‌పై పైపులు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

కాళ్ల: కోమటిగుంట గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని గ్రామ సర్పంచ్ బోనం భాగ్యశ్రీ శివకుమార్ మంగళవారం తెలిపారు. గ్రామంలో మహంకళమ్మ, వెంకమ్మ అమ్మవార్ల ఆలయ పునర్నిర్మాణం చేపట్టారు. అయితే ఆలయం ముందు డ్రెయినేజీ ఉండటం వల్ల డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలని ఆలయ నిర్వహకులు తన దష్టికి తీసుకొచ్చినట్లు ఆమె స్పష్టం చేశారు. దీంతో డ్రెయినేజీ సమస్య పరిష్కరించేందుకు సుమారు లక్ష రూపాయలతో రెండు అడుగుల పైపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పైప్ లైన్లు ఏర్పాటు వల్ల ఆలయ నిర్మాణానికి ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆమె స్పష్టం చేశారు. పనులను వైఎస్సార్ సీపీ నాయకులు బోనం శివకుమార్ పరిశీలించారు. పైపుల ఏర్పాటుతో ఆలయ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

గ్రంథాలయం.. విజ్ఞాన దేవాలయం



ఉండి గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులను పరిశీలిస్తున్న పెద్దిరాజు తదితరులు

ఉండి: గ్రంథాలయం విద్యార్థులకు విజ్ఞాన దేవాలయం వంటిదని ఆర్‌టీవ సూపరిండెంట్ వీవీ పెద్దిరాజు అన్నారు. ఉండి శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో మనదగ్గర లేని ఎన్నో పుస్తకాలు ఉంటాయన్నారు. వాటిని చదివి ఎన్నో ఉన్నతమైన పోటీ పరీక్షలకు హాజరు కావచ్చునని అన్నారు. తాను కూడా గ్రూప్ 4లో విజయం సాధించేందుకు గ్రంథాలయాన్ని వినియోగించుకొని విజయం సాధించానని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జేవీ కృష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యూలైన్ స్టీల్ గ్రిల్స్ పనుల పరిశీలన



ఆలయంలో ఏర్పాటుచేసిన స్టీల్ గ్రిల్స్ పనులు పరిశీలిస్తున్న ఈవో, ఆలయ మాజీ చైర్మన్‌లు

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో క్యూలైన్ల కోసం స్టీల్ గ్రిల్స్‌ను ఏర్పాటుచేశారు. ఆలయంలో ఉత్సవాలు, కార్తీకమాసం, కార్తీక సోమవారం, దేవి శరన్నవరాత్రులు, శివరాత్రి పర్వదినాల్లో ఆలయానికి భక్తులు వేలాదిగా తరలి వస్తుంటారు. భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్లు ఏర్పాటుచేస్తుంటారు. ప్రతీ సంవత్సరం క్యూలైన్ల ఏర్పాటు నిమిత్తం అధిక మొత్తంలో వ్యయం అవుతుండడంతో ఆలయ అధికారులు స్టాండిడ్‌గా ఉండే విదంగా ఏర్పాట్లు చేశారు. రూ. 18 లక్షల వ్యయంతో ఈ స్టీల్ గ్రిల్స్ నిర్మాణం పనులు జరుగుతున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ తెలిపారు. ఆలయం మండపం నుంచి ధ్వజ స్తంభం ప్రాంగణం వరకూ ఏర్పాటుచేసిన స్టీల్ గ్రిల్స్‌ను ఎప్పటికప్పుడు తొలగించుకోవచ్చన్నారు. అలాగే ఆలయం లోపల నందీశ్వరుని నుండి స్వామి వారిని దర్శించుకునే ప్రదేశంలో మాత్రం స్టాండిడ్ గ్రిల్స్ ఏర్పాటుచేశామన్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన స్టీల్స్ గ్రిల్స్ వల్ల ఆలయ ప్రాంగణం శోభాయమానంగా కనిపిస్తుందని భక్తులు హర్షం వ్యక్తంచేశారు. మాజీ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అడవిపాలెంలో సామూహిక సాయిసత్య వ్రతాలు

యలమంచిలి: అడవిపాలెం గ్రామంలోని శ్రీ సాయివిఠల్ మందిరం 20వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆలయం వద్ద సామూహిక సాయిసత్య వ్రతాలు నిర్వహించారు. వార్షికోత్సవం ఉత్సవాలు సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు బాబా ఊరేగింపుతో ప్రారంభించారు. సాయంత్రం దూప్ హారతి ఇచ్చిన తరువాత ఆరు గంటల నుంచి మంగళవారం ఉదయం ఆరు గంటల వరకు 12 గంటలపాటు ఓంసాయి శ్రీసాయి జయ జయ సాయి అంటూ అఖండ సాయినామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. బాబాకు మంగళవారం ఉదయం హారతి, సుప్రభాతం, అభిషేకం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహిక సాయిసత్య వ్రతాలు జరిగాయి. ఈ వ్రతంలో పెద్ద సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు. వ్రతం అనంతరం షిరిడి సాయిబాబాకు చందనోత్సవం నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణతో వార్షికోత్సవ ఉత్సవాలు ముగిసాయి. సాయి సేవకులు పేరాబత్తిన సత్యనారాయణమూర్తి, సుశీల దంపతులు, పిల్లా విజయ గోపాలకృష్ణ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

యోగాతో మానసిక ఉల్లాసం

తాడేపల్లిగూడెం (టీఓసీ): యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసం సాధ్యపడుతుందని, ప్రతి విద్యార్థి యోగాను అలవర్చుకోవాలని పతంజలి యోగాలయం యోగా గురువు ఇంజుమూరి మాధవరావు అన్నారు. సత్యసాయి ఆలయం సమీపంలో సమ్మర్‌యోగా శిక్షణా ముగింపు సందర్భంగా మంగళవారం నేర్చుకొన్న యోగా స్టూడెంట్స్‌కు తొలుత యోగాసనాల పోటీలు నిర్వహించి, అనంతరం విజేతలకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ కారుమూరి పార్వతి, కె.వేణు, ఎం.సుభద్ర, దత్తాత్రేయ శర్మ, శానం గోవిందు, యోగా విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

26న ఆకివీడు నగర పంచాయతీ సమావేశం

ఆకివీడు: ఈ నెల 26వ తేదీన ఆకివీడు నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ జామి హైమావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ సమావేశంలో పట్టణంలోని పలు సమస్యలపైన, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరుగుతుందని, అజెండాలోని అంశాలపై చర్చిస్తారన్నారు.

నేడు ఉండిలో మండల పరిషత్ సమావేశం

ఉండి: ఈ నెల 24వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అందరు ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఎంపీపీ తెలిపారు.

మావుళ్లమ్మ సన్నిధిలో..



అమ్మవారి సన్నిధిలో కోస్టల్ ఎస్పీ జీబీఆర్ మధుసూదన్‌రావు

భీమవరం(ప్రకాశం చౌక్) : శ్రీమావుళ్లమ్మ అమ్మవారిని మంగళవారం కోస్టల్ ఎస్పీ జీబీఆర్ మధుసూదన్‌రావు (విశాఖపట్టణం) దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జునశర్మ వేదాఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బాబురావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా కృషి చేయాలి

మొగల్తూరు: విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరేటా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ పుష్పరాజ్యం సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నాడు-నేడులో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పదో తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారన్నారు. పాఠశాలలో ప్రారంభమయ్యే లోపులో జగనన్న విద్యా కానుక కిట్లును సిద్ధం చేసుకోవాలని, నాడు-నేడులో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు త్వరతగతిన పూర్తియ్యేలా కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో ఎంపీడీఓ ఆర్‌సీ ఆనంద్ కుమార్, పంచాయతీ రాజ్ ఏఈ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజా కొనుగోలు చేస్తాం

ఇరగవరం: మండలంలోని ఇరగవరంలో ఒక రైస్ మిల్లు వద్ద నూక శాతం ఎక్కువగా ఉందని చెప్పి ధాన్యం దించుకోవడం లేదని మంగళవారం రైతులు ఆందోళన చేశారు. వెంటనే ఎస్ఐ కె చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేశారు. సివిల్ సప్లై ఆర్ఐ పోతురాజు ప్రభుత్వం ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తుందని రైతులకు చెప్పారు. రైస్ మిల్లర్‌తో మాట్లాడి ముందు ధాన్యం దించుకోవాలని సూచించారు. నూక శాతం ఎక్కువగా ఉంది అని మిల్లర్ చెప్పడంతో సివిల్ సప్లైస్ డీఎం తో మాట్లాడారు. రైతులుకు ఇబ్బంది లేకుండా ధాన్యం దించుకోవాలని ఏవైనా ఇబ్బందులు ఉంటే అనంతరం చూద్దామని చెప్పడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.